పైపులైన్ వేశారు.. పూడ్చడం మరిచారు

- అధికారుల నిర్లక్ష్యం.. కాలనీవాసులకు శాపం

రామగుండం: మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం కాలనీవాసులకు శాపంగా మారింది. రైల్వేస్టేషన్ మీదుగా అక్బర్‌నగర్ యాష్‌పాండ్ వరకు ఉన్న కాలనీ వరకు భగీరథ అధికారులు 10రోజుల క్రితం కందకం తవ్వి భూగర్భంలో నుంచి పైపులైన్ వేశారు. ఈ పైపులైన్ రైల్వేస్టేషన్ మీదుగా అక్బర్‌నగర్, కుందనపల్లి, ఐటీసీ, రాజీవ్ రహదారి వైపు వెళ్లే ప్రధాన రహదారి మీదుగా కందకం తవ్వారు. అక్బర్‌నగర్ ప్రవేశద్వారం వద్ద తవ్విన కందకంలో కొంతమేర మట్టిని పూడ్చడంతో చిన్నపాటి వాహనాలకు మాత్రమే అనుకూలంగా ఉంది. కాగా పైపులైన్ వేసి 10రోజులైనా కాలనీలోని పలు చోట్ల ఇళ్ల ఎదుట కందకం పూడ్చకపోవడంతో బొట్టు శ్రీనివాస్ అనే ఆటోడ్రైవర్ తన ఆటోను ఇంట్లో నుంచి బయటికి పరిస్థితి నెలకొందని వాపోతున్నాడు. 10రోజులుగా ఉపాధి కోల్పోయానని తెలిపాడు.



పూడ్చకుండా వదిలేసిన పైపులైన్ కందకం

కాగా కొన్ని చోట్ల కందకంలో కొంతమేర మట్టిని పూడ్చడంతో ఇటీవల కురిసిన వర్షానికి వాహనాల రాకపోకలతో కందకం వద్ద వాహనాలు దిగబడ్డాయి. ఇప్పటికే పలువురి వాహనాలు అదుపు తప్పి కిందపడడంతో గాయాల పాలయ్యారు. భగీరథ అధికారుల నిర్లక్ష్య వైఖరిపై కాలనీవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి కాలనీవాసుల ఇబ్బందులు తొలగించేందుకు కందకంలో మట్టిని పూడ్చి రహదారిని పునరుద్ధరించాలని కోరుతున్నారు.



ఓదెల: కాజీపేట్ నుంచి బల్లార్షా సెక్షన్ల మధ్యలోని ఓదెల రైల్వేస్టేషన్ సమీపంలోని లెవల్ క్రాసింగు గేట్ మరమ్మతు పనులతో గ్రామస్తులు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. బుధవారం గేట్ రిపేరుతో ఓదెల నుంచి మండల కార్యాలయాలకు, పెగడపల్లికి వెళ్లే ప్రయాణికులు తిప్పలు పడ్డారు. తరచుగా గేట్ రిపేరుతో ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. రైల్వేశాఖ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

క్లుప్తంగా

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి



ముగ్గుపోస్తున్న ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్

ధర్మారం: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో జాప్యం చేయకుండా లబ్ధిదారులు సకాలంలో పూర్తి చేయాలని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం పలువురి లబ్ధిదారుల ఇళ్లకు ఎంపీడీవో ముగ్గుపోశారు. ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారంగా దశల వారీగా బిల్లులు చెల్లించనున్నట్లు తెలిపారు. ఎంపీవో రమేశ్, కార్యదర్శి రవీందర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పాలకుర్తి రాజేశం గౌడ్, కాడే సూర్యనారాయణ, మాజీ ఎంపీటీసీ తోడెటి రాజలింగయ్య, మాజీ ఉపసర్పంచు ఓద్నాల శంకరయ్య, మార్కెట్ డైరెక్టర్ కాంపెల్లి రాజేశం, నాయకులు దేవి జనార్దన్, ఓరం చిరంజీవి, ఎండీ అష్మ, కంసాని ఎల్లయ్య, దేవి లావణ్య పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కాల్వశ్రీరాంపూర్: సీజనల్ వ్యాధులపై పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో పూర్ణచందర్‌రావు సూచించారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంచినీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయాలని, తాగునీటి పైపులైన్ లీకేజీ లేకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఎంపీడీవో పూర్ణచందర్ రావు, వైద్యాధికారులు డాక్టర్లు శ్రీనివాస్, మహేందర్, భావన, కార్యదర్శులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

నీట్ ర్యాంకర్‌కు సన్మానం



సన్మానిస్తున్న హెచ్‌ఎం డోమినిక్

జ్యోతినగర్: నీట్‌లో ఉత్తర తెలంగాణలో నాలుగో ర్యాంకు, ఎంసెట్‌లో 48వ ర్యాంకు సాధించిన రిషిక శర్మను బుధవారం సన్మానించారు. ఎన్టీపీసీ రామగుండం పీటీఎస్‌లోని సెయింట్ క్లేర్ హైస్కూల్‌కు చెందిన పూర్వ విద్యార్థిని రిషిక శర్మను హెచ్‌ఎం డోమినిక్ జ్ఞాపిక అందించి సన్మానించారు.

డబుల్‌బెడ్రూం ఇంటి నంబర్లు, విద్యుత్ మీటర్లపై సమీక్ష

పెద్దపల్లిరూరల్: డబుల్‌బెడ్రూం ఇంటి నంబర్లు, విద్యుత్ మీటర్లపై మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ విద్యుత్ అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని చందపల్లి, రాంపల్లి డబుల్‌బెడ్రూం లబ్ధిదారులకు ఎమ్మెల్యే విజయరమణారావు, కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు కేటాయించిన ఇళ్లకు ఇంటి నంబర్లు, విద్యుత్ మీటర్లు ఇవ్వడానికి ఈనెల 19 నుంచి 21 వరకు మున్సిపల్ కార్యాలయంలో విద్యుత్‌శాఖ సమన్వయంతో స్పెషల్ కౌంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు కావాల్సిన జిరాక్స్ పత్రాలు తీసుకురావాలని సూచించారు. అందుబాటులో లేని వారు 23న ఇంటి నంబర్ల కోసం మున్సిపల్ కార్యాలయంలో, విద్యుత్ మీటర్ల కోసం విద్యుత్‌శాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. మున్సిపల్ ఏఈ సతీశ్, విద్యుత్‌శాఖ అధికారులు రాజ్‌కుమార్, శ్రీనివాస్, జగదీష్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

రామగుండం: అంతర్గాం మండల కేంద్రంలో టీయూసీఐ రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఐఎఫ్‌టీయూలో వచ్చిన అంతర్గత విబేధాలతో 14 రాష్ట్రాల్లో సంఘటిత, అసంఘటిత రంగాల్లో పని చేస్తున్న కార్మిక సంఘాలన్నీ టీయూసీఐలో అక్టోబర్ 20న హైదరాబాద్‌లో విలీనం కానున్న ప్రతినిధులు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఆడెపు శంకర్, పెంద్యాల రమేశ్, కట్ట తేజేశ్వర్, రాజు, అంజయ్య, జానీ, మల్లేశ్, రాజేశ్, వెంకటేశ్, సంతోష్ పాల్గొన్నారు.

అంతర్ జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు

పాలకుర్తి: మధ్యప్రదేశ్ ఐఅండ్‌పీఆర్ కమిషనర్ పరికిపండ్ల నరహరి తండ్రి పరికిపండ్ల సత్యనారాయణ స్మారకార్థం బసంత్‌నగర్‌లో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నుంచి అంతర్ జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ సభ్యులు కన్నం వెంకటేశ్ బుధవారం తెలిపారు. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్ జిల్లాల పరిధిలో మొత్తం 34జట్లు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

కొలతల ప్రకారమే యూనిఫాం

కోల్‌సిటీ: విద్యార్థులకు అనుగుణంగా సరైన కొలతలతో ఈ ఏడాది యూనిఫాం కుట్టించామని అదనపు కలెక్టర్, నగరపాలక కమిషనర్ అరుణశ్రీ అన్నారు. గోదావరిఖని అశోక్‌నగర్ జెడ్పీ బాలికల హైస్కూల్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం పంపిణీ చేశారు. అనంతరం ఆవరణలో మొక్కలు నాటారు. నగరపాలక డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, మండల విద్యాధికారి చంద్రయ్య, హెచ్‌ఎం మల్లేశం, మెప్మా టీఎంసీ మౌనిక పాల్గొన్నారు.



యూనిఫాం అందిస్తున్న అదనపు కలెక్టర్ అరుణశ్రీ

బల్దియాలో మినీ ట్యాంక్‌బండ్ శుభ్రం

కోల్‌సిటీ: వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం మినీ ట్యాంక్ బండ్ చెరువుగా గుర్తించిన మల్కాపూర్ చెరువును నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శుభ్రం చేశారు. నగరపాలక సిబ్బంది, స్వశక్తి మహిళలు చెరువులో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించారు. నగరపాలక సంస్థ శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్, మెప్మా టీఎంసీ మౌనిక ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



శుభ్రం చేస్తున్న బల్దియా సిబ్బంది

విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించాలి

కాల్వశ్రీరాంపూర్: ప్రతీ విద్యార్థి ప్రాథమిక దశ నుంచే మొక్కలు నాటి సంరక్షించాలని, భావితరాలకు ఆదర్శంగా నిలవాలని ఎంఈవో సిరిమల్ల మహేశ్ కుమార్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ పేరున మొక్క కార్యక్రమంలో భాగంగా బుధవారం విద్యార్థులు మొక్కలు నాటారు. హెచ్‌ఎంలు రాజారాం, సమ్మయ్య, మాధవి పాల్గొన్నారు.

జూలపల్లి పాఠశాలలో వన మహోత్సవం

కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లి జెడ్పీపాఠశాలలో బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా వన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మొక్కలు నాటారు. ఎంపీడీవో లలిత, హెచ్‌ఎం సూజాత, కార్యదర్శి శంకర్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



కమాన్‌పూర్: పాఠశాలలో వన మహోత్సవం

మొక్కలు నాటడం ప్రతీఒక్కరి బాధ్యత

సుల్తానాబాద్: మొక్కలు నాటడం ప్రతీఒక్కరి బాధ్యత అని పెద్దపల్లి ఏజీపీ ఉప్పు రాజు అన్నారు. జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ పాఠశాల, ప్రగతినగర్‌లో బుధవారం జరిగిన కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించాలని ఆయన సూచించారు. హెచ్‌ఎం ఎలువాక సరిత, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

• అదుపుతప్పిన బైక్.. చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

రామగుండం: వాహన రిజిస్ట్రేషన్‌కు వస్తున్న క్రమంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడడంతో ఒకరు మృతి చెందారు. రామగుండం ఎస్సై గుండేటి సంధ్యారాణి వివరాల ప్రకారం.. స్థానికంగా ఓ వ్యక్తి ఫైనాన్స్‌లో బైక్ విక్రయించగా హన్మకొండకు చెందిన వ్యక్తులు కొన్నారు. కొన్న వాహనం రిజిస్ట్రేషన్ నిమిత్తం హన్మకొండ నుంచి ఎన్టీపీసీకి తన్నీరు శ్రీనివాస్, పల్లంపల్లి రోహిత్ ఇద్దరు మంగళవారం వస్తుండగా రామగుండం బైపాస్ మూలమలుపు వద్ద వాహనం అదుపు తప్పి పడడంతో తీవ్రగాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో తన్నీరు శ్రీనివాస్‌కు ఛాతిపై బలమైన గాయాలు కాగా, మరో వ్యక్తి రోహిత్‌కు రెండు కాళ్ల ఎముకలు విరిగాయి. స్థానికులు 108కు సమాచారం అందించడంతో చికిత్స నిమిత్తం గోదావరిఖని ఆస్పత్రికి తరలించారు. కాగా చికిత్స పొందుతూ తన్నీరు శ్రీనివాస్(22) మృతిచెందాడు. మృతుడి నేత్రాలను దానం చేశారు. రోహిత్‌ను మెరుగైన చికిత్స నిమిత్తం హన్మకొండలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

• ఆలయాన్ని సందర్శించిన ఎండోమెంట్ అధికారులు

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని రాయదండి గ్రామ శ్రీచిలుకల రామేశ్వరాలయాన్ని మంగళవారం రాత్రి ఇన్‌చార్జి దేవాదాయ, ధర్మాదాయశాఖ ఎండోమెంట్ అధికారి బొడుక సదయ్య సందర్శించారు. ఆలయ విశిష్టత, ప్రాధాన్యత, ఆలయ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయం ఎండోమెంట్ జాబితాలోనే ఉన్నప్పటికీ ప్రభుత్వపరంగా ఎలాంటి సహాయం అందడం లేదని, ఆలయానికి దీపధూప, నైవేద్యాలకు ప్రతీ నెల నిధులు మంజూరు చేయించాలని కోరారు.

అనుమతి లేని స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

గోదావరిఖనిటౌన్: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అనుమతి లేని, నియమ నిబంధనలు పాటించని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం కోరారు. బుధవారం ఆయన రామగుండం ఎంఈవో గడ్డం చంద్రయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలో చేర్పించే ముందు పాఠశాలకు అనుమతులు ఉన్నాయా లేదా అని తెలుసుకోవాలని హితవపలికారు. అనుమతులు లేకున్నా ఇష్టానుసారంగా నడుపుతున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఎల్కపల్లి సురేశ్, మండల అధ్యక్షుడు మాతంగి సాగర్ ఉన్నారు.

• కమ్యూనిటీ హాలును ప్రారంభించండి

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం ఆర్జీ–2 ఏరియా పోతనకాలనీలో నివాసం ఉంటున్న సింగరేణి కార్మికుల కోసం ఏర్పాటు చేసిన కమ్యూనిటీ హాల్‌తో పాటు గ్రంథాలయన్ని వెంటనే ప్రారంభించాలని ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవి రావు కోరారు. ఆర్జీ–2 యాజమాన్యం పోతన కాలనీలో నిర్మించిన కమ్యూటీ హాల్, గ్రంథాలయన్ని బుధవారం ఆయన నాయకులతో కలిసి సందర్శించారు. వెంటనే కమ్యూనిటీ హాల్‌తో పాటు గ్రంథాలయాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సెంట్రల్ సెక్రటరీ రాంచందర్, బ్రాంచ్ సెక్రటరీ ఎంఆర్‌సీ రెడ్డి, క్రాంతి కిరణ్, గంగాధర్, శ్రీనివాస్, మల్లేశ్, సంతోష్, కిరణ్‌కుమార్, రంజిత్‌కుమార్, శంకర్, మహేందర్, ప్రసాద్ పాల్గొన్నారు.

• ఉపాధ్యాయుల సర్దుబాటు జీవోను పునః సమీక్షించాలి

సుల్తానాబాద్: రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయుల సర్దుబాటుకు వచ్చిన జీవోను పునః సమీక్షించాలని విద్యాశాఖ సంచాలకులు డాక్టర్ నవీన్ నిక్కొలస్‌ను రాష్ట్ర అధ్యక్షుడు మిట్టపల్లి రాధాకృష్ణ కోరారు. బుధవారం హైదరాబాద్ సెక్రటేరియట్‌లోని ఆయన చాంబర్‌లో కలిసి డైరీ అందజేశారు.

• క్రీడా పాఠశాలలకు ఎంపిక పోటీలు ప్రారంభం

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్ జెడ్పీహైస్కూల్లో క్రీడా పాఠశాల ఎంపిక పోటీలను ఎంఈవో సిరిమల్ల మహేశ్ కుమార్ బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. నాలుగో తరగతిలో ప్రవేశం పొందేందుకు విద్యార్థులకు అర్హత పోటీలు నిర్వహించారు. హెచ్‌ఎం వెంకటేశ్, పీఈటీలు ప్రశాంత్‌రెడ్డి, కుమార్, దుర్గాప్రసాద్, మణిమాల పాల్గొన్నారు.

• సీపీఐ గెలుపు కోసం కృషి చేయండి

గోదావరిఖని: సీపీఐ పార్టీని వివిధ డివిజన్లలో బలోపేతం చేయాలని సీపీఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ అన్నారు. స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన రిటైర్డ్ కార్మిక సంఘం సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా పడాల కనకరాజు, సహాయ కార్యదర్శిగా ఎర్రగొల్ల చేరాలు, కోశాధికారిగా రాపోలు రాజేశ్వరరావును ఎన్నుకున్నారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్, నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య, రిటైర్డ్ కార్మిక నాయకులు పడాల కనకరాజు, ఎర్రగొల్ల చేరాలు, దాసరి రామస్వామి, మహేందర్‌రావు, మల్లేశ్ పాల్గొన్నారు.

మంత్రి వివేక్‌కు సన్మానం



మంత్రిని సన్మానిస్తున్న బాబర్ సలీంపాషా

జ్యోతినగర్: రాష్ట్ర కార్మిక, మైనింగ్‌శాఖ మంత్రిగా సెక్రటేరియట్‌లో బాధ్యతలు చేపట్టిన వివేక్‌ను బుధవారం ఐఎన్టీయూసీ జాతీయ సీనియర్ కార్యదర్శి బాబర్ సలీంపాషా సన్మానించారు. సెక్రటరీ ఆల్ ఇండియా ఐఎన్టీయూసీ స్టేట్ జనరల్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి, నేషనల్ ఐఎన్టీయూసీ సెక్రటరీ, మున్సిపల్ సహకార్ సంఘ్ జంట నగరాల అధ్యక్షుడు ఆదిల్ షరీఫ్, ఐఎన్టీయూసీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ విజయ్‌కుమార్ ఉన్నారు.

ధర్మారం: రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్‌ను మాల మహానాడు ఆఫ్ ఇండియా యువజన విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి మగ్గిడి దీపక్ బుధవారం సన్మానించారు.

సుల్తానాబాద్: రాష్ట్ర మంత్రి వివేక్‌ను సెక్రటేరియట్‌లోని ఆయన చాంబర్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సుల్తానాబాద్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మీ–రాజమల్లు, గాజుల హరీశ్, శ్రీధర్ పటేల్, సజ్జత్, ఐఎన్టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్ ఉన్నారు.

జూలపల్లి: మంత్రి వివేక్‌ను జూలపల్లికి చెందిన వివేక్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు పాటకుల మహేశ్ కలిశారు.

ఓదెల: మంత్రి వివేక్‌ను మండల కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లో కలిసి సన్మానించారు. అల్లం సతీశ్, పల్లె ప్రశాంత్ ఉన్నారు.

పోరాటాలను ఉధృతం చేయాలి

యైటింక్లయిన్‌కాలనీ: దేశంలో పెరుగుతున్న కార్పొరేట్ ముద్ర, శ్రామిక హక్కులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాటాలను ఉధృతం చేయాలని సీపీఐ జిల్లా సెక్రటరీ తాండ్ర సదానందం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌతమ్ గోవర్ధన్ కోరారు. సీపీఐ 4వ మహాసభల సందర్భంగా బుధవారం రామగుండం ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించిన కమాన్‌పూర్ మండల సీపీఐ పార్టీ ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజారత్నం, రవీందర్, శాంసన్, అన్నారావు, తిరుపతి, సత్యనారాయణ, సురేశ్, మహేందర్, సంపత్, లింగయ్య, వెంకటేశ్, రాజయ్య పాల్గొన్నారు.

టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ కన్వీనర్‌గా అంబాల



నియామక పత్రం అందుకుంటున్న సతీశ్

పాలకుర్తి: టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ కన్వీనర్‌గా బసంత్‌నగర్‌కు చెందిన అంబాల సతీశ్‌ను నియమించినట్లు టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ ప్రీతమ్ నాగరీగరీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాన్ని మంత్రి గడ్డం వివేక్ చేతుల మీదుగా సతీశ్‌కు అందజేశారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలుచేయాలి

ఎలిగేడు: రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి కోరారు. ఎలిగేడు ఎంపీడీవోకు బుధవారం వినతిపత్రం అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, మాజీ ఎంపీపీ తానిపత్తి స్రవంతి, మోహన్‌రావు, కవ్వంపల్లి దుర్గయ్య, లక్ష్మి, కొండయ్య, సంతోష్, బాలయ్య, రాజేశం, సత్యనారాయణ, అజయ్, వినోద్, రాము, రాజేశం, దేవేందర్ ఉన్నారు.


ఎస్సైకి సన్మానం

ఎలిగేడు: ఎలిగేడు ఎస్సై సత్యనారాయణను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. పోలీస్ స్టేషన్ ప్రారంభం కావడంతోపాటు నూతనంగా వచ్చిన ఎస్సైని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి, మాజీ ఎంపీపీ దంపతులు తానిపర్తి స్రవంతి మోహన్‌రావు, మాజీ సర్పంచ్ రాచర్ల కొండయ్య, నాయకులు న్యాతరి పోచయ్య, బాపయ్య, రాజేశం, రమేశ్, నారాయణ, అజయ్, వినోద్, దేవేందర్, నరేశ్, మధు పాల్గొన్నారు.

20న సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని స్వప్నకాలనీలో ఉన్న సాయిబాబా ఆలయ వార్షికోత్సవం 20న నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. వేదమూర్తులు ఉప్పరమల్యాల లక్ష్మణ శర్మ, గూడ రమేశ్ శర్మ వార్షికోత్సవం నిర్వహణ జరపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు, మహిళలు పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించడంతో పాటు ఆలయ నిర్వహణ, అభివృద్ధికి సహకరించాలని కోరారు.

జూలపల్లిలో పెద్దమ్మ బోనాలు



కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లిలో ముదిరాజ్ కులస్తులు బుధవారం పెద్దమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. నెత్తిన బోనాలతో పెద్దమ్మ ఆలయానికి వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు.

ఆర్థికసాయం అందజేత

జూలపల్లి: మండలంలోని తేలుకుంట గ్రామానికి చెందిన నిరుపేద కోడూరి సతీశ్ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నేనున్నా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రఘువీర్‌సింగ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి స్వచ్ఛంద సంస్థ తరఫున రూ.పదివేలు అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు శేఖర్, రవీందర్‌రెడ్డి, నర్సింగం, స్వామి, శ్రీను, మల్లేశం, పంజాల తిరుపతి, పూరెల్ల అనిల్ ఉన్నారు.

సింగరేణి వార్తలు

జీఎం కార్యాలయంలో యోగా దినోత్సవం

గోదావరిఖని: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సింగరేణి సీఎండీ బలరాం ఆదేశాలతో సింగరేణివ్యాప్తంగా అన్ని ఏరియాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ ఆధ్వర్యంలో ఆర్జీ–1 జీఎం కార్యాలయంలో 3వ రోజు ఉద్యోగులు, అధికారులు యోగా కార్యక్రమం నిర్వహించారు. పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, సీఎంఓఏఐ ప్రతినిధి శ్రావణ్‌కుమార్, జీఎం ఆఫీస్ ఇన్‌చార్జి రాజు, అధికారులు మోహన్‌రావు, భీమా, నాగుల వేణు, హనుమంతరావు, యోగా శిక్షకులు అన్నపూర్ణ, జ్యోతి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



యోగా శిక్షణలో ఉద్యోగులు, అధికారులు

పర్సనల్ డీజీఎంకు సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి రామగుండం ఆర్జీ–2 ఏరియాకు బదిలీపై వచ్చిన పర్సనల్ డీజీఎం అరవిందరావును సింగరేణి గుర్తింపు సంఘం ఆర్జీ–2 ఏరియా ఏఐటీయూసీ నాయకులు బుధవారం కలిశారు. ఆర్జీ–2 బ్రాంచ్ కార్యదర్శి రవీందర్ నాయకులతో కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. అనంతరం కార్మికుల పెండింగ్ సమస్యలు వివరించారు. కేంద్ర కమిటీ నాయకులు రాజారత్నం, అన్నారావు, శాంసన్, సాంబశివరావు, రవికుమార్, రాజు, మహేందర్, లక్ష్మీనారాయణ, లచ్చన్న, రాజిరెడ్డి, వెంకటేశ్, కృష్ణ, మదన్, మోహన్, అక్రమ్, సమత, దివ్య, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



సన్మానిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

నిమ్‌లో శిక్షణ తరగతులు

గోదావరిఖని: సింగరేణి ఆర్జీ–2 ఏరియాలో నర్సుండ్కర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్–2, 2వ బ్యాచ్ జూన్ 18 నుంచి 21 తేదీ వరకు అధికారులకు ఇన్ హౌస్ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమానికి ఆర్జీ–2 జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య, జీఎం(హెచ్ఆర్డీ) కార్పొరేట్ వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. డీజీఎం నిమ్ ఎస్టీ జావీద్ అక్మల్ హుస్సేని, ఎక్స్‌టర్నల్ ఫ్యాకల్టీ జగదీష్, అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

రామగిరి: ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలు సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆర్జీ–3 ఇన్‌చార్జి, ఏపీఏ జీఎం కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. ఆర్జీ–3, ఏపీఏ ఏరియాలో ప్రాతినిధ్య సంఘమైన ఐఎన్టీయూసీ ప్రతినిధులతో బుధవారం జీఎం కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించారు. ఏరియాలకు సంబంధించిన పలు అంశాలపై ప్రాతినిధ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డి, సభ్యులతో జీఎం పలు అంశాలపై చర్చించారు. అనంతరం జీఎం మాట్లాడుతూ కార్పొరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. సమావేశంలో స్ట్రక్చర్ కమిటీ సభ్యులు సాయికృష్ణ, శ్రీనివాస్‌రావు, మల్లిక, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్‌బాబు, ఎస్‌వోటూ జీఎం ఎం.రాంమోహన్, ప్రాజెక్టు అధికారులు జె.రాజశేఖర్, సీ.హెచ్.వెంకటరమణ, విభాగాధిపతులు చంద్రశేఖర్, సుదర్శనం, రాజేంద్రకుమార్, కాశీ విశ్వేశ్వరరావు, అధికారులు చంద్రశేఖర్, సునీల్‌ప్రసాద్ పాల్గొన్నారు.



సమావేశం నిర్వహిస్తున్న జీఎం కె.నాగేశ్వరరావు

కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేత



గోదావరిఖని: ఆర్జీ–1 ఏరియాలో 24 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులను బుధవారం ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ అందజేశారు. ఇందులో 19 మంది పురుషులు, 5గురు మహిళలు ఉన్నారు. అనంతరం జీఎం మాట్లాడుతూ సింగరేణి సీఎండీ బలరాం చొరవతో త్వరితగతిన కారుణ్య నియామక ఉత్తర్వులు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, ఏఐటీయూసీ నాయకులు రంగు శ్రీను, సీఎంఓఏఐ ప్రతినిధి శ్రావణ్‌కుమార్, జీఎం ఆఫీస్ ఇన్‌చార్జి రాజు, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ నాగుల వేణు, సీనియర్ పీవో హనుమంతరావు, ఫిరోజ్‌ఖాన్, సీనియర్ అసిస్టెంట్ సంతోష్ పాల్గొన్నారు.